# హంతకులను ఉరి తీయాలి

## డాక్టర్ మోమితా హత్యపై వెల్లువెత్తిన నిరసనలు
## వీధుల్లో ర్యాలీలు.. కొవ్వొత్తులతో నివాళి

కలకత్తా నగరంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మోమితాపై లైంగికదాడికి పాల్పడి హత్యచేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని ప్రతిఒక్కరూ నినదించారు. శనివారం ఆయా పార్టీలు, సంఘాలు, పాఠశాలల ఆధ్వర్యంలో పల్లె, పట్టణం తేడాలేకుండా ప్లకార్డులు చేతపట్టి వీధుల్లో ర్యాలీలు నిర్వహించారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. కొవ్వొత్తులు వెలిగించి డాక్టరమ్మకు నివాళి అర్పించారు. ఆలిండియా మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) పిలుపు మేరకు ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు, సిబ్బంది రోడ్డెక్కారు. దోషులను వెంటనే ఉరి తీసి మోమితా కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాలను కోరారు. మరింత కఠినమైన చట్టాలు రావాల్సిన అవసరం ఉందన్నారు.

– నమస్తే నెట్‌వర్క్


సత్తుపల్లి టౌన్: ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైద్యులు, సిబ్బంది



బోనకల్లు: నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న వైద్య సిబ్బంది


ఎడ్యుకేషన్ : ర్యాలీ చేస్తున్న స్మార్ట్‌కిడ్జ్ స్కూల్ చిన్నారులు


కారేపల్లి : నిరసన వ్యక్తం చేస్తున్న వైద్యసిబ్బంది


చింతకాని: నిరసన తెలుపుతున్న వైద్యులు, సిబ్బంది



మధిర: నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న వైద్యులు, సిబ్బంది



మామిళ్లగూడెం : కొవ్వొత్తుల ర్యాలీ చేస్తున్న మహిళలు


నేలకొండపల్లిలో నిరసన తెలుపుతున్న వైద్యులు సిబ్బంది


ఖమ్మం : సీపీఐ ఆధ్వర్యంలో ర్యాలీ..



కూసుమంచి : ప్లకార్డులు ప్రదర్శిస్తున్న వైద్యులు సిబ్బంది

## ప్రైవేటు ఆసుపత్రిపై కేసు నమోదు

మామిళ్లగూడెం, ఆగస్టు 17 : ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిపై శనివారం ఖమ్మం టూటౌన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా గ్రామానికి చెందిన గర్భవతి స్వాతి గత నెల 27వ తేదిన ప్రసవం కోసం నెహ్రూనగర్ ప్రాంతంలో ఉన్న అంకుర ఆసుపత్రిలో చేర్పించారు. అదేరోజు సాయంత్రం సిజేరియన్ చేసి పాప పుట్టిందని, తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని తెలిపారు. రాత్రి సమయానికి స్వాతికి సీరియస్‌గా ఉందని, ప్లేట్‌లెట్స్ ఎక్కించాలని వెంటనే తీసుకొని రావాలని చెప్పడంతో ఒక అరగంట వ్యవధిలో బ్లడ్‌బ్యాంక్ నుంచి తీసుకుని వచ్చేసరికి పరిస్థితి విషమించిందని బాధితురాలిని వెంటనే హైదరాబాద్‌కు తరలించాలని వైద్యులు తెలిపారు. దీంతో కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరిశీలించి ఖమ్మంలో వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని దానివల్ల ఆమె పరిస్థితి విషమంగా మారిందని తెలిపారు. వారు చేసిన నిర్లక్ష్యానికి లక్షల రూపాయల ఖర్చు కావడంతోపాటు స్వాతి తనకు పుట్టిన పాపను సైతం దగ్గరకు తీసుకునే పరిస్థితి లేదని మరో సర్జరీ చేయాలని హైదరాబాద్‌లో ఆసుపత్రి వర్గాలు తెలిపారు. దీంతో నిర్లక్ష్యంగా వైద్యం చేసినందుకు అంకుర ఆసుపత్రిపై స్వాతి మామ గింజల సురేందర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు సీఐ బాలకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-1** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **శీలం రాజేశ్వరరావు,** S/o : **దుర్గారావు, వయస్సు :** 26 సం||లు, **వృత్తి :** వ్యాపారం, **నివాసం :** ఇ.నెం. 5-5-189/243/4T, సంభానీనగర్, ఖమ్మం పట్టణం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
**షెడ్యూలు ఆస్తి :** ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా ఖమ్మం జిల్లా పరిషత్ ఖమ్మం పట్టణ మున్సిపల్ ఏరియాలోని సంభానీనగర, అల్లీపురం రోడ్డు నందు గల పాకబండ సర్వే నెం. 166/A మరియు 168 మింజుమలే ప్లాటు నెం.50 గల ఖాళీ స్థలం మొత్తం విస్తీర్ణం. 266-66 చదరపు గజములు లేక 222-96 చదరపు మీటర్లు, **డాక్యుమెంట్ నెం. 4304/2011** గల స్థిరాస్తికి సరిహద్దులు : **తూర్పు:** ప్లాటు నెం. 55, **పడమర :** 20 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం :** ప్లాటు నెం. 49, **దక్షిణం :** ప్లాటు నెం. 51.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

### ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బ్రహ్మరౌతు నాగ అర్చన,** W/o : **పాపారావు, వయస్సు :** 23 సం||లు, **వృత్తి :** ప్రవేటు ఎంప్లాయ్, **నివాసం :** ఇ.నెం. 8-8-195, శుక్రవారపేట, శివాలయం వీధి, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.
**షెడ్యూలు ఆస్తి :** ఖమ్మం జిల్లా, అష్యూరెన్సుల రిజిస్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్ (లోగా ఖమ్మం అర్బన్ మండలం), రఘునాథపాలెం మండలం, కోయచలక గ్రామ పంచాయితీ పరిధిలో గల, కోయచలక రెవిన్యూ గ్రామ సర్వే నెంబరు 35/8/2 మిం.లే., ఏ వార్డునకు మరియు ఏ బ్లాకునకు చెందనటువంటి ప్లాటు నెం. 553, విస్తీర్ణం. 111-11 చ||గ||లు మరియు ప్లాటు నెం. 554, విస్తీర్ణం. 111-11 చ||గ||లు వెరశి మొత్తం విస్తీర్ణం. 222-22 చ||గ||లు లేక తత్సమానం 185-79 చ||మీ||లు, **డాక్యుమెంట్ నెం. 2838/2016** గల ఆస్తికి సరిహద్దులు : **తూర్పు:** 25-0 అడుగుల వెడల్పు గల ప్రపోజుడు రోడ్డు, **పడమర :** ప్లాటు నెం. 570 మరియు 571, **ఉత్తరం :** ప్లాటు నెం. 555, **దక్షిణం :** ప్లాటు నెం. 552.

**జి.హరేందర్ రెడ్డి**
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

**బిజినెస్ ఆఫర్**
★ఎటువంటి పెట్టుబడి లేకుండా లైఫ్, హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలు జాయిన్ చేపించడం ద్వారా పార్ట్ టైం ఆదాయం కావాలనుకులే వారు సంప్రదించగలరు. డి.వెంకటేశ్వర్లు, సెల్ : 9581575356
KMM-

**WANTED**
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

**CHANGE OF NAME**
★I, TALLURI VIJAYA LAKSHMI (OLD NAME) R/O. H.NO.20-5-143/11, CONTRACTORS COLONY, PALWANCHA, BHADRADRI KOTHAGUDEM DIST, TELAGANA. CHANGED MY NAME AS BODEPUDI VIJAYALAXMI (NEW NAME). W/O. TALLURI PADMANABHAM.
Kmm

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు



సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

## డ్రగ్స్ రహిత తెలంగాణ కావాలి : ఎమ్మెల్సీ

ఖమ్మం ఎడ్యుకేషన్/ ఖమ్మం కమాన్‌బజార్, ఆగస్టు 17 : డ్రగ్స్, మాదకద్రవ్యాల రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ ఐక్యం కావాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక సదస్సు నిర్వహించారు. ఎక్సైజ్ సీఐ కృష్ణ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను డ్రగ్స్‌కి అలవాటు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్, విద్యాసంస్థల కరస్పాండెంట్స్, డాక్టర్స్, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## లకారం ట్యాంక్‌బండ్‌పై వైద్యశిబిరం


మాట్లాడుతున్న బొల్లికొండ శ్రీనివాసరావు

ఖమ్మం సిటీ, ఆగస్టు 17: ఖమ్మం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లకారం ట్యాంక్‌బండ్‌పై శనివారం వాకర్స్‌కు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఉదయం 6 నుంచి 9 గంటల వరకు దాదాపు 200 మందికి షుగర్, బీపీ పరీక్షలు చేశారు. పది మందికి అధిక మోతాదులో షుగర్, 15మందికి బీపీ ఉన్నట్లు గుర్తించి తగిన సలహాలు, సూచనలు చేశారు. లయన్స్‌క్లబ్ ఖమ్మం ప్రెసిడెంట్ డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక సమాజంలో బీపీ, షుగర్ వ్యాధులను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు.

## జనగణన, బీసీ రిజర్వేషన్లపై నేడు సదస్సు

ఖమ్మం సిటీ, ఆగస్టు 17 : సర్దార్ పాపన్నగౌడ్ జయంతిని పురస్కరించుకుని కుల జన గణన, బీసీల రిజర్వేషన్లు, భూ సమస్యలపై ఖమ్మం ఖానాపురంలోని ఎంఎస్ కన్వెన్షన్ హాల్లో ఈ నెల 18వ తేదీ ఆదివారం సదస్సు నిర్వహిస్తున్నామని బహుజన పొలిటికల్ సెంటర్ రాష్ట్ర నాయకుడు పొడకంటి రాంబాబు అన్నారు. శనివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సదస్సుకు ముఖ్యఅతిథులుగా జస్టిస్ చంద్రకుమార్, ప్రముఖ మేధావి కంచె ఐలయ్య హాజరవుతారని తెలిపారు.

## హమాలీపై ట్రాఫిక్ కానిస్టేబుల్ దాడి

మామిళ్లగూడెం, ఆగస్టు 17: నగరంలోని మూడో పట్టణ ప్రాంతం గాంధీచౌక్ కిరాణ దుకాణాల సముదాయం వద్ద విధులు నిర్వహిస్తున్న ఓ ట్రాఫిక్ కానిస్టేబుల్ హమాలీపై దాడిచేసిన ఘటన శనివారం చోటుచేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. గాంధీచౌక్ కిరాణా దుకాణాల్లో హమాలీగా పనిచేస్తున్న వ్యక్తి లారీ నుంచి లోడ్‌ను దించేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో లారీని డ్రైవర్ ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా నిలుపుతున్న క్రమంలో సదురు హమాలీ వెనుక నుంచి డ్రైవర్‌కు సిగ్నల్ ఇస్తున్నాడు. ఈ సమయంలో ట్రాఫిక్ అక్కడే విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ జోక్యం చేసుకున్నాడు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన కానిస్టేబుల్ హమాలీపై దాడి చేశాడు. దీంతో హమాలీ ముక్కు నుంచి తీవ్ర రక్తస్రావం కావడంతో తోటి హమాలీలు కానిస్టేబుల్ చర్యలను తీవ్రంగా ఖండించి నిలదీశారు. దీంతో బాధితుడ్ని తానే స్వయంగా ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించాడు. ఈ ఘటనపై హమాలీలు త్రీవ ఆగ్రహంతో ఉండడంతోపాటు దుకాణాలు యజమానులు సైతం హమాలీలకు మద్దతు తెలిపి నిరసన వ్యక్తం చేసేందుకు సిద్ధంకావడంతో ట్రాఫిక్‌లో విధులు నిర్వహిస్తున్న మరో హెడ్ కానిస్టేబుల్ వారి మధ్య రాజీ చేసినట్లు ఆయా వర్గాలు తెలిపాయి.

## వైరా ఏవోగా మంజుఖాన్ బాధ్యతల స్వీకరణ

వైరారూరల్, ఆగస్ట్17: వైరా మండల వ్యవసాయశాఖ అధికారిగా మయాన్ మంజుఖాన్ శనివారం బాధ్యతలు చేపట్టారు. వైరాలో ఏవోగా విధులు నిర్వర్తించిన ఎస్.పవన్‌కుమార్ ఖమ్మం జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో టెక్నికల్ ఏవోగా బదిలీ అయ్యారు.

## రూరల్ మండల ఏవోగా ఉమానగేష్

ఖమ్మం రూరల్, ఆగస్టు 17: మండల వ్యవసాయశాఖ అధికారిగా ఉమానగేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన నాగేశ్వరరావు భూసార పరీక్షా కేంద్రానికి బదిలీ కాగా, జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏవో టెక్నికల్‌గా పనిచేసిన ఉమానగేష్ బదిలీ చేశారు.

## డీపీవో హరికిషన్ సరెండర్

మామిళ్లగూడెం, ఆగస్టు 17 : జిల్లా పంచాయతీ అధికారి ఈ.హరికిషన్‌ను ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. జిల్లాలో గ్రామ పంచాయతీల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం, అధికారులతో సమన్వయంగా పని చేయడంలో విఫలమైయ్యారనే కారణాలతో సరెండర్ చేస్తునట్లు పేర్కొన్నారు. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు జడ్పీ డిప్యూటీ సీఈవో నాగలక్ష్మికి డీపీవోగా ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు.

## నేడు సర్వాయి పాపన్న జయంతి

మామిళ్లగూడెం, ఆగస్టు 17: నగరంలోని లకారం ట్యాంక్‌బండ్ వద్ద ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకులను నిర్వహించనున్నట్లు జిల్లా బీసీ సంక్షేమాధికారి జ్యోతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటలకు లకారం ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న పాపన్న విగ్రహం వద్దకు బీసీ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## దరఖాస్తుల ఆహ్వానం

మామిళ్లగూడెం, ఆగస్టు 17: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ(ఐఐహెచ్‌టీ) హైదరాబాద్‌లో 2024-25 విద్యా సంవత్సరానికి డిప్లొమా కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తునట్లు ఏడీ విజయలక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడేళ్ల డిప్లొమా కోర్సులో 60 సీట్లు ఉన్నాయని, ఆసక్తి ఉన్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన బీసీ, జనరల్ అభ్యర్థులు 23 ఏళ్లలోపు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 25 ఏళ్లలోపు వారు అర్హులుగా తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఆగస్టు 31వ తేదీ వరకు WWW.TSHT.TELANGANA.GOV.IN వెబ్‌సైట్ ద్వారా అప్లికేషన్ పొంది నిర్దేశించిన సమయంలోపు కమిషనర్ కార్యాలయం, చేనేత భవన్, నాంపల్లి, హైదరాబాద్, లేదా హన్మకొండలోని ఏడీ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## రేపు మిస్ట్‌లో ఓరియంటేషన్ ప్రోగ్రాం

సత్తుపల్లిటౌన్, ఆగస్టు 17: స్థానిక మదర్‌థెరిస్సా అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలలో 2024-25 విద్యాసంవత్సరంలో బీటెక్ మొదటి సంవత్సరం వివిధ బ్రాంచ్‌లకు చెందిన విద్యార్థులకు ఈ నెల 19న ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చలసాని హరికృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ జేఎన్‌టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ హైదరాబాద్ సీనియర్ ప్రొఫెసర్ ఓబీవీ రమణయ్య హాజరవుతారన్నారు.

## బీఎల్‌వోలు ఇంటింటి సర్వే చేయాలి

వేంసూరు, ఆగస్టు 17: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బీఎల్ఓలు ప్రతి ఇంటిని సర్వే చేయాలని తహసీల్దార్ ఎంఏ రాజు సూచించారు. శనివారం తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫాం-6 ద్వారా ఓటుహక్కు నమోదు, మార్పులు, చేర్పులు, స్థానికంగా ఉండకపోతే వారిని గుర్తించి తొలగించాలన్నారు.

## హోటల్‌లో అగ్ని ప్రమాదం

మామిళ్లగూడెం, ఆగస్టు 17 : ఖమ్మం నగరంలోని రెండో పట్టణ ప్రాంతం నెహ్రూనగర్‌లో ఉన్న వైభవ్ హోటల్‌లో శనివారం రాత్రి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. వంట గదిలో వేడిగా ఉన్న నూనె పడి ఒక్కసారిగా మంటలు లేవడంతో సామాన్లు కాలిపోయాయి. కిచెన్‌లో ఉన్నవారు కేకలు వేస్తూ బయటకు పరుగులు తీశారు. ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో ఫైర్ అధికారి నాగరాజు ఆధ్వర్యంలో మంటలను అదుపులోకి తెచ్చారు.

## నోట్‌పుస్తకాలు, కంపాక్స్‌బాక్స్‌లు వితరణ

సత్తుపల్లిటౌన్, ఆగస్టు17: సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మండలంలోని సత్యంపేట, బంగ్లాబజార్ గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న 62 మంది విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, కాంపాక్స్‌బాక్స్‌లను సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేర్ డాక్టర్ సుధారాణి అందజేశారు.

## నూతన రుణాలు పంపిణీ

ఎర్రుపాలెం, ఆగస్టు 17: మండలంలోని తక్కెళ్లపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సభ్యులకు నూతన రుణాలను డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, మేనేజర్ రాంబాబు శనివారం పంపిణీ చేశారు. బ్యాంక్ సీఈవో కృష్ణ, సిబ్బంది సంధ్య, మహేష్ పాల్గొన్నారు.

## ఇన్‌చార్జి జీసీడీవోగా రవికుమార్

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 17 : కేజీబీవీల పర్యవేక్షణకు సంబంధించిన గర్ల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్(జీసీడీవో) ఇన్‌చార్జిగా కేశవపట్నం రవికుమార్‌కు బాధ్యతలు అప్పగిస్తూ డీఈవో సోమశేఖరశర్మ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు పనిచేసిన భూలక్ష్మి ఆరోగ్య సమస్యల కారణంతో విధుల నుంచి తప్పుకోవడంతో అకడమిక్ మానిటరింగ్ అధికారిగా పనిచేస్తున్న రవికుమార్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు.

## 20వ తేదీ వరకు రేషన్ పంపిణీ

రఘునాథపాలెం, ఆగస్టు 17 : ప్రజా పంపిణీకి చెందిన రేషన్‌షాపుల ద్వారా ప్రజలకు అందించే రేషన్ బియ్యం సరఫరాను ఈ నెల 20వ తేదీ వరకు పొడిగించినట్లు ఖమ్మం జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్ బియ్యం షాపులకు చేరుకోవడం ఆలస్యం అయినందున ఆగస్టు నెల గడువును పొడిగించడం జరిగిందన్నారు. రేషన్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి ప్రతిఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రేషన్‌డీలర్లు సైతం పెంచిన గడువు ప్రకారం ప్రతిరోజు ఉదయం, సాయంత్రం అందుబాటులో ఉండి కార్డుదారులకు రేషన్ పంపిణీ చేయాలన్నారు.

## అవధానుల రామకృష్ణశర్మకు సన్మానం

మధిర రూరల్, ఆగస్టు 17: మధిర మండలం సిరిపురం గ్రామ పురోహితుడు అవధానుల రామకృష్ణశర్మను లలితా కళాసమాఖ్య, రుద్రాక్ష వైభవం, ఆధ్యాత్మిక పీఠం సంయుక్తంగా హైదరాబాద్‌లోని కళాభవన్‌లో శనివారం సన్మానించాయి. 'అర్చక వైభవ రత్న' బిరుదును, స్వర్ణ కంకణాన్ని ప్రదానం చేశాయి.

## పారిశుధ్య పనుల పర్యవేక్షణ

మధిర రూరల్, ఆగస్టు 17: మండలంలోని తొండలగోపారం, తొర్లపాడు గ్రామాల్లో పారిశుధ్య పనులను కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీరాజ్ శనివారం పర్యవేక్షించారు. ఆరోగ్య పర్యవేక్షకుడు లంకా కొండయ్య, ఏఎన్ఎం భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఉపకరణాల తయారీపై శిక్షణ

మధిర రూరల్, ఆగస్టు 17: ప్లాస్టిక్ బాటిళ్లతో ఫ్లవర్ బొకేలు, బోధనపకరణాల తయారీపై మండలంలోని మాటూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు పూర్వ ఉపాధ్యాయుని చాంద్‌బేగం శనివారం శిక్షణ ఇచ్చారు. ప్రధానోపాధ్యాయుడు దీవి సాయి కృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం


నగదు అందజేస్తున్న కానిస్టేబుళ్లు

ఎర్రుపాలెం, ఆగస్టు 17: కల్లూరులో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న వెంకటకృష్ణ (2009 బ్యాచ్) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఎర్రుపాలెం మండలం చొప్పకట్లపాలెంలో గ్రామానికి చెందిన ఇతడి కుటుంబం మధిరలో స్థిరపడింది. మధిరలోని టీచర్స్ కాలనీలో శనివారం దశదిన కర్మకు వెంకటకృష్ణ బ్యాచ్ కానిస్టేబుళ్లందరి తరపున జంపయ్య సాయిలు, గిరి, కొండ, భాస్కర్, శాంత కుమార్, సుమన్, మంగీలాల్, కృష్ణ, జనార్ధన్ తదితరులు హాజరయ్యారు. రూ.2 లక్షలను వెంకటకృష్ణ కుటుంబ సభ్యులకు అందించారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఎర్రుపాలెం, ఆగస్టు 17: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన పొట్టేటి తిరుపతిరెడ్డి, తన ఏడేళ్ల కుమారుడు అవినాష్‌రెడ్డితో కలిసి శనివారం మీనవోలు దాటి మధిర వెళ్తున్నాడు. మీనవోలు గ్రామానికి చెందిన కర్నాటి వెంకట్రామిరెడ్డి(55) తన పొలం నుంచి రోడ్డుపైకి బైక్‌పై వస్తున్నాడు. ఈ రెండు వాహనాలు బలంగా ఢీకొన్నాయి. తీవ్ర గాయాలతో వెంకట్రామిరెడ్డి అక్కడికక్కడే మృతిచెందాడు. తిరుపతిరెడ్డికి, అవినాష్‌రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని 108 సిబ్బంది మధిర ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స చేయించి, మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## రైతులకు రుణమాఫీ నిధులు జమచేయాలి

పెనుబల్లి, ఆగస్టు 17: ప్రభుత్వం చేపట్టిన రూ.2 లక్షలు రుణమాఫీ పథకంలో భాగంగా రూ.2 లక్షలపైన రుణాలున్న రైతులకు కూడా రుణమాఫీ వర్తింప చేయాలని సీపీఐ మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్ ప్రభుత్వాన్ని శనివారం ఒక ప్రకటనలో కోరారు. రూ.2 లక్షలు పైన అప్పు ఉన్న వారికి కూడా వారి ఖాతాల్లో ముందుగానే రూ.2 లక్షలు జమ చేసిన తర్వాత మిగిలిన అప్పు రైతులు చెల్లించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు.

## ప్రైమరీస్కూల్‌కు వంట గిన్నెలు వితరణ

పెనుబల్లి, ఆగస్టు17: లయన్స్‌క్లబ్ ఆఫ్ సప్తగిరి వీఎం బంజర వారి ఆధ్వర్యంలో క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ మిట్టపల్లి జనార్దన్ కుమారుడు పుట్టినరోజు సందర్భంగా వీఎం బంజర ప్రైమరీ స్కూల్‌కు వంట గిన్నెలను శనివారం అందజేశారు. ఎస్కే అబ్దుల్ సలాం, శ్రీధరాల సుబ్బారావు, మిట్టపల్లి శ్రీధర్, కారుమంచి ఆనంద్, పెరుమాళ్ల రామారావు, నాళ్ల జయరాం, పోట్రు వెంకటేశ్వరరావు, బాబురావు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు స్థల సర్వే..

బోనకల్లు, ఆగస్టు 17: మండలంలోని లక్ష్మీపురం రెవెన్యూ పరిధిలోగల సర్వే నంబర్ 401, 220లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుకు స్థలాన్ని సంబంధిత శాఖ అధికారులు శనివారం పరిశీలించి, సర్వే చేయించారు. నివేదికను జిల్లా అధికారులకు పంపనున్నట్లు చెప్పారు. జిల్లా సర్వేయర్ హాసీన్‌అజాం, మండల సర్వేయర్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యం, జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

బోనకల్లు ఆగస్టు 17: పారిశుధ్యం, జ్వరాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్ అన్నారు. ఆయన శనివారం మండల పరిషత్ కార్యాలయంలో వైద్య, పంచాయతీరాజ్, ఐకేపీ, ఐసీడీఎస్ స్పెషల్ ఆఫీసర్లతో సమావేశమయ్యారు. గ్రామాల్లో పారిశుధ్యం, జ్వరాలపై సమీక్షించారు. పారిశుధ్య పనులు, దోమల నివారణ చర్యలు ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. ఎంపీవో కోటేశ్వరశాస్త్రి, ఐసీడీఎస్ అదనపు సీడీపీవో మధుబాల, డాక్టర్ ప్రశాంత్, సీహెచ్‌వో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బావిలో పడి మహిళ మృతి

కూసుమంచి, ఆగస్టు 17: రెండు రోజులుగా కనిపించకుండా పోయిన మహిళ శనివారం బావిలో శవమై కనిపించిన ఘటన మండలంలోని కోక్యాతండాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. కోక్యాతండాకు చెందిన బాణోత్ కమలమ్మ(65) రెండు రోజులుగా కనిపించకపోవడంతో కొడుకు సురేశ్, బంధువులు వెతుకుతుండగా బావిలో శవమై కనిపించింది. సురేశ్ ఫిర్యాదు మేరకు ఎస్సై నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 21న కోచింగ్ క్యాంపు ప్రారంభం

ఖమ్మం, ఆగస్టు 17 : పాలేరు నియోజకవర్గంలోని నిరుద్యోగులను రానున్న పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసే ఉద్దేశంతో రైట్‌ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్‌కుమార్ సహకారంతో ఏర్పాటు చేస్తున్న పొంగులేటి శ్రీనన్న ఉచిత కోచింగ్ క్యాంప్‌ను ఈ నెల 21వ తేదీ బుధవారం ప్రారంభిస్తున్నట్లు పొంగులేటి కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని గోడ పత్రికను క్యాంపు కార్యాలయంలో కిరణ్‌తో కలిసి ఆవిష్కరించారు.

## విద్యాసంస్థల్లో రాఖీ వేడుకలు

ఖమ్మం ఎడ్యుకేషన్, ఆగస్టు 17 : నగరంలోని టైనిటాట్స్, త్రివేణి పాఠశాలల్లో శనివారం రాఖీ పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో టైనిటాట్స్ కరస్పాండెంట్ శెట్టి భాస్కర్, ఉపాధ్యాయులు, త్రివేణి పాఠశాలలో డైరెక్టర్ వీరేంద్రచౌదరి, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమత సూపర్‌జేమ్స్‌లో రక్షాబంధన్

కొణిజర్ల, ఆగస్టు17: మండల కేంద్రంలోని సూపర్‌జేమ్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు వారి తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. స్కూల్ ప్రిన్సిపాల్ కొనతం ఉమాశంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.